క్లుప్తంగా

ఆర్యవైశ్య భవనం కేటాయించాలని మంత్రికి వినతి



ఆర్యవైశ్యులతో మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఆర్యవైశ్య సంఘం భవనానికి సంగారెడ్డిలో స్థలం కేటాయించాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజీ అనంతకిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తోపాజి ఆనంద్ కిషన్‌గుప్తా, జిల్లా మహాసభ అధ్యక్షుడు మునిగాల మాణిక్‌ప్రభు గుప్తా, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు జూకంటి లక్ష్మణ్‌గుప్తా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటగిరి సతీష్‌గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు చేనూరి భాస్కర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



యువకులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, మండల అధ్యక్షులు రాజేశ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి తరలిన గీత కార్మికులు



కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న గీత కార్మికులు

నారాయణఖేడ్: కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొనేందుకు ఖేడ్ నియోజకవర్గం నుంచి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా అంజాగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గీతకార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గొర్రెల యూనిట్ల పంపిణీ



రాయికోడ్: గొర్రెల యూనిట్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ మమత

రాయికోడ్(అందోల్): మండలంలోని నాగసప్లిలో ఆ గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా సోమవారం గొర్రెల యూనిట్లను, మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మమతాఅశోక్, సర్పంచ్ మైపాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఉట్‌పల్లిలో గొర్రెలను పంపిణీ చేశారు. గ్రామానికి సంబంధిచి 12 యూనిట్‌ల గొర్లు వచ్చాయని వైస్ ఎంపీపీ పండరియాదవ్ అన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నేతాజి, తాలుక గొల్లకుర్మ సంఘం ప్రభాకర్ కుర్మ, నాగల్‌గిద్ద టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పండరి, నాయకులు మల్‌గొండ, అంజన్న, దత్తు, యూత్ నాయకులు భీమన్న, సంతోష్ పాల్గొన్నారు.



మనూరు: గొర్లను పంపిణీ చేస్తున్న నాయకులు

కేసీఆర్‌ను ఓడించే శక్తులు పుట్టలేదు

- పార్టీని నమ్మినవారికి తప్పకుండా ఫలితం
- మంత్రి హరీశ్‌రావు



సంగారెడ్డి మున్సిపాలిటీ: మార్కెట్ కమిటీ చైర్మన్, నాయకులతో మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణలో సీఎం కేసీఆర్ కు ప్రజలకు మధ్య వీడని పేగుబంధం ఏర్పడిందని, దాన్ని ఓడించే శక్తులు ఇంకా పుట్టలేదని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే అధిష్టానం అని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అధిష్టానం ఢిల్లీలో ఉంటుందని, వారు చెప్పిందే చేయాలన్నారు. కానీ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కు ప్రజలే బాసులని అన్నారు. ఉద్యమంలో పనిచేసి పార్టీని నమ్ముకున్న వారికి పదవులు వస్తుండడం సంతోషకరమన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీఎం కేసీఆర్ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఈ రెండు ప్రాజెక్టులకు నీరును విడుదల చేసి జిల్లాను సస్యశ్యామలం చేయనున్నామన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ ప్రభు గౌడ్, వైస్ చైర్మన్ ఖాజా ఖాన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వి.భూపాల్ రెడ్డి, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్, ఎంపీలు బీబీ పాటిల్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జెడ్పీటీసీలు సునీతా మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడుభూములపై హక్కులతో గిరిజనుల జీవితాల్లో వెలుగు

జహీరాబాద్: పోడుభూములపై హక్కులు కల్పించడంతో గిరిజనుల జీవితాల్లో వెలుగు వచ్చినట్లయిందని మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. సోమవారం పోడు భూముల రైతులకు హక్కులు కల్పించి, పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. జహీరాబాద్, అందోలు నియోజకవర్గాలకు చెందిన 1127 మంది గిరిజనులు సాగు చేసుకుంటున్న 1808.07 ఎకరాలకు సంబంధించి పట్టాలు అందించడం జరిగిందన్నారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ గిరిజనులకు పోడుభూముల పట్టాలు అందించి ధైర్యంగా వ్యవసాయం చేసుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో పది స్థానాలను గెలుస్తాం

ఉమ్మడి మెదక్ జిల్లాలో పదింటికి పది అసెంబ్లీ స్థానాలను బీఆర్‌ఎస్ గెలుచుకోవడం ఖాయమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. సోమవారం జహీరాబాద్‌లో రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్‌కు పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో సంగారెడ్డి అసెంబ్లీ స్థానాన్ని కోల్పోయామన్నారు. వచ్చే ఎన్నికల్లో మాత్రం సంగారెడ్డి స్థానంతో పాటు మొత్తం పది స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని బూర్దిపాడ్ గ్రామ శివారులో ఆటో పార్కు కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



వట్‌పల్లి: సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం మండలంలోని పోతులబోగుడాలోని ఎమ్మెల్యే తన నివాసంలో ఖాదిరాబాద్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త మైకోటి లింగమ్మ అనారోగ్యంతో ప్రవేట్ చికిత్స పొందుతుండగా వైద్యం కోసం మంజూరైనా రూ.1.50 లక్షల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అల్లాదుర్గ్ మండలం రెడ్డిపల్లికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మృతుడికి పార్టీ సభ్యత్వం ఉండడంతో అతని కుటుంబానికి ప్రమాద బీమా ద్వారా రూ.2లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్నూర (సంగారెడ్డి): పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్యం అందించినప్పటికీ మృతి చెందడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.24వేల చెక్కును మృతుడి తండ్రి దుర్గయ్యకు అందజేశారు. సీడీసీ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, నాయకులు నామ్య, బిక్షపతి పాల్గొన్నారు.



హత్నూర: చెక్కు అందజేస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

నారాయణఖేడ్: పెద్దశంకరంపేట మండలం రామోజీపల్లికి చెందిన అనంతరావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి సోమవారం ఖేడ్‌లోని తన నివాసంలో బాధితుడి కుటుంబీకులకు అందజేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాధాకిషన్, మాజీ సర్పంచ్ దేవారెడ్డి, మనోహర్‌పాటిల్, నాయకులు నారాగౌడ్, సంగమేష్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన బీజేపీ నేతలు



నారాయణఖేడ్: కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న సంగప్ప

నారాయణఖేడ్: ఇటీవల తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఖేడ్ నియోజకవర్గానికి చెందిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప ఘనంగా సన్మానించారు. అనంతరం కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధులతో జరిగిన భేటీలో సంగప్ప పాల్గొన్నారు.

జహీరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని జహీరాబాద్ నియోజకవర్గం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంచందర్ రాజనర్సింహా, నియోజకవర్గం నాయకులు జగన్, విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, బక్కయ్యగుప్తా, ప్రశాంత్ పాటిల్, వీరారెడ్డి, రఘువేందర్‌నాయక్, అశోక్, సోమ అనిల్, రమేష్, హరీష్, ఏక్‌నాథ్ పాటిల్, అడివన్నలు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి పార్టీ నాయకులతో సమావేశమై నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



'ప్రైవేట్'ను వీడి ప్రభుత్వ పాఠశాలకు..

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని చెప్పుకోవచ్చు. ఓ చిన్నారిని ఎల్‌కేజీ, యూకేజీ ప్రైవేట్ పాఠశాలలో చదివించి వారి తల్లిదండ్రులు, తాత కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించారు. జిన్నారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లయ్య తన మనువరాలిని సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. పాఠశాల హెచ్‌ఎం అంజయ్య చిన్నారికి పుస్తకాలను అందజేసి పాఠశాలలో చేర్పించుకున్నాడు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్‌ఎం కోరారు. – జిన్నారం(పటాన్‌చెరు)

ఇళ్ల పట్టాల పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలి

వట్‌పల్లి(అందోల్): ఇళ్ల పట్టాల పంపిణీలో సింగూరు ముంపు బాధితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సోమవారం ఖాదిరాబాద్ గ్రామానికి చెందిన పలువురు దళితులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేశ్‌జోషితో కలిసి వట్‌పల్లి తహసీల్దారు కార్యాలయానికి వచ్చారు. దీంతో అధికారులు ఎవరూ లేకపోవడంతో వినతిపత్రాన్ని కార్యాలయ గది తలుపులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌జోషి మాట్లాడుతూ సింగూర్ బ్యాక్ వాటర్‌తో ఖాదిరాబాద్ గ్రామం ముంపునకు గురికావడంతో అప్పట్లో ముంపు బాధితులకు 2.28 ఎకరాలను ఎంపిక చేసినా ఇప్పటివరకు కేటాయించలేదన్నారు. ముంపునకు గురైన సమయంలో ఇళ్లను వదిలేసి సొంత డబ్బులతో స్థలాలను కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నామన్నారు. అధికారులు చేపట్టిన విచారణలో ఈ వివరాలను నమోదు చేయకపోవడంతో తమకు ప్రభుత్వం నుంచి ఏలాంటి లబ్ధి చేకూరలేదని వాపోయారు. ఇప్పటికైనా ఇళ్ల పట్టాలను అందజేసేవిధంగా చూడాలని కోరారు. మంత్రి హరీశ్‌రావు జహీరాబాద్ పర్యటన సందర్భంగా అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చిన వారంతా ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వచ్చింది. ఈ విషయమై డిప్యూటీ తహసీల్దారు శంభిరెడ్డిని వివరణ కోరగా కార్యాలయ సిబ్బందితో కలిసి జహీరాబాద్‌లోని పోడుపట్టాల పంపిణీ కార్యక్రమానికి వెళ్లామని, ఇద్దరు వీఆర్‌ఏలను కార్యాలయంలో ఉండాలని సూచించామని సమాధానం చెప్పారు.



తహసీల్దారు గది తలుపులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చిన్నారులకు నాట్యజ్యోతి అవార్డులు

నారాయణఖేడ్: హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మెమోరియల్ హాల్‌లో శ్రీమయూరీ నృత్యాలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నృత్య పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 150మంది చిన్నారులు పాల్గొనగా ఖేడ్‌కు చెందిన 20మంది చిన్నారులు ప్రతిభ చూపి నాట్యజ్యోతి అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం అవార్డులను అందుకున్న చిన్నారులను స్థానిక పోలీసు డివిజన్ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి అభినందించారు. నాట్యగురువు ప్రశాంత్, కౌన్సిలర్ కవితావిఠల్, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నగేష్, ఏఎంసీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, పురోహితులు మోహన్‌జోషి, అభిషేక్ షెట్కార్, ముత్యంరాజు పాల్గొన్నారు.



చిన్నారులతో డీఎస్పీ వెంకట్‌రెడ్డి

నిధులు మంజూరు చేయించాలని వినతి

జహీరాబాద్: ఎరుకల సంఘం భవనానికి నిధులు మంజూరు చేయించాలని ఆ సంఘం నాయకులు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణను కోరారు. సోమవారం ఆయన జహీరాబాద్ వచ్చిన సందర్భంగా సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు మహేష్, అశోక్, నర్సింహులు, శివరాజ్, నారాయణ, గోపాల్, రాములు, విఠల్, సంతోష్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా బోనాలు



జిన్నారం: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం, చెట్లపోతారం గ్రామాల్లో పోచమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం రాత్రి బోనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత చిట్కుల్ సర్పంచ్ నీలం మధు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, ప్రజాప్రతినిధులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోహీర్(జహీరాబాద్): మండంలోని పైడిగుమ్మల్ గ్రామ శివారులో వెలిసిన గండి మైసమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.



జిన్నారం: పోతరాజులు, భక్తులతో నీలం మధు



కోహీర్: బోనాలతో వెళ్తున్న మహిళలు

సంక్షిప్త వార్తలు

◆ సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని వివిధ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌కాలనీలోని నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామచంద్రారెడ్డినగర్ కాలనీలో పలుచోట్ల వర్షపు నీరు, డ్రైనేజీనీరు ఇళ్లలోకి చేరుతోందని తన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాం రెడ్డి, రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌గుప్తా, కాలనీవాసులు పాల్గొన్నారు.

◆ ఇంటిపన్నులు తగ్గించాలని లేఖలు రాస్తాం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పెరుగుతున్న ఇంటి పన్నును తగ్గించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు లేఖలు రాస్తామని తెల్లాపూర్ నేబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరగారి రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్నుల విషయంపై రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో హెచ్‌ఎండీఏ పరిధిలోని మున్సిపాలిటీ పరిధిలలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీ కాలనీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లక్ష లేఖలు రాయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

◆ విద్యార్థులకు వైద్య చికిత్సలు

మునిపల్లి(అందోల్): రాష్ట్రీయ బాల స్వస్థ్య అధ్వర్యంలో ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆయా తరగతుల విద్యార్థులకు సోమవారం వైద్య చికిత్సలు నిర్వహించారు. కంటిచూపు, చెవులు, దంతాలతో పాటు తదితర చికిత్సలు నిర్వహించినట్లు ఆయూష్ డాక్టర్ గౌరిశంకర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖమ్రోద్దీన్, ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు వినయ్, గోపాల్, కుమార్, ప్రీతి పాల్గొన్నారు.

◆ బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంకు వినతి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మల్గి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మారుతియాదవ్ జహీరాబాద్ డిపో మేనేజర్ రజినికృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుల నిమిత్తం మండల కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీఎంకు వివరించారు.

◆ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ తొంట యాదమ్మ అన్నారు. మండల పరిధిలోని నిజాంపూర్ గ్రామంలో మురుగు కాలువల నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కుమారుడు చింతా సాయినాథ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ చాకలి రవి, సొసైటీ డైరెక్టర్ విఠల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

◆ హెల్త్ కార్డుల పంపిణీ

హత్నూర(సంగారెడ్డి): సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హోప్ న్యూరో హాస్పిటల్ సహకారంతో రెండో విడతలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు ఉచితంగా హెల్త్ కార్డులను పంపిణీ చేశామని ఆ సంస్థ అధ్యక్షులు శివ శంకర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లేష్, మొగులయ్య, మహమ్మద్ సాబీర్, దశరథ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

◆ కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

ఝరాసంగం(జహీరాబాద్): సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో చేపట్టిన పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల ఉద్యోగ, కార్మికులు ఇస్మాయిల్, సంగన్న, రాందాస్, గైబన్న, అశోక్, సుదీర్, విఠల్ పాల్గొన్నారు.

◆ కిష్టయ్యనే అధ్యక్షుడిగా కొనసాగించాలని తీర్మానం

హత్నూర (సంగారెడ్డి): కాంగ్రెస్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు బోరబట్ల కిష్టయ్యను కొనసాగించాలని, లేనిపక్షంలో మండలంలోని ప్రతి కార్యకర్త కాంగ్రెస్‌కు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ మండల సమావేశాన్ని దౌల్తాబాద్‌లో నిర్వహించారు. సమావేశానికి మండల నాయకులు, కార్యకర్తలకు సమాచారం లేకుండా నూతనంగా నియమించిన అధ్యక్షుడి ఎన్నిక చెల్లదన్నారు. రాబోయే ఎన్నికల వరకు పొట్లచెరువు కిష్టయ్యనే అధ్యక్షుడిగా కొనసాగించాలని తీర్మానం చేసినట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హకీం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఉపాధ్యాయులకు సన్మానం

మనూరు(నారాయణఖేడ్): మనూరు ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల 12మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో పుల్‌కూర్తి గ్రామానికి చెందిన పీఎస్‌ఆర్ (పోతుల సంగారెడ్డి) యువసేన అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషితోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత చదువులకు ఎంపికవడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రకాంత్, భీంరావు, విజయ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కిష్టయ్య, సంగ్రాం, శిలింగం, సొంకిబాయి, శివకేశవ్, యాదగిరి పాల్గొన్నారు.

◆ ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించండి

నారాయణఖేడ్: ఉపాధి హామీ పథకంలో భాగంగా గత మే నెలలో నాలుగు వారాల పాటు చేసిన పనులకు సంబంధించి కూలి డబ్బులు చెల్లించాలని మండలంలోని గైరాన్‌తండాకు చెందిన బాధిత కూలీలు కోరారు. 20మంది నాలుగువారాల పాటు పనులు చేసినట్లు తెలిపారు. కానీ.. ఇంతవరకూ పనులకు సంబంధించి కూలి డబ్బులు చెల్లించలేదని వాపోయారు. డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శిని కోరినా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీంతో చేసేదేమీలేక ఎంపీడీకో దృష్టికి విషయాన్ని తీసుకెళితే బిల్లు కంప్యూటర్ ఆపరేటర్‌కు ఇచ్చామని, త్వరలో వస్తాయని చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కూలిడబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు.

◆ 13, 14 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠాపనలు

నారాయణఖేడ్: నాగల్‌గిద్ద మండలం ఇరక్‌పల్లిలో ఈ నెల 13, 14 తేదీల్లో శివలింగం నంది విగ్రహాల ప్రతిష్ఠాపనలు నిర్వహించనున్నట్లు ఇకర్‌పల్లి సర్పంచ్ విఠల్‌రావుపాటిల్ తెలిపారు. మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ సోమవారం ఖేడ్‌లోని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు టీపీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్‌ను కలిసి ఆహ్వానిస్తూ ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బ్రహ్మానందరెడ్డి, శేరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, గౌతంసిద్దు, భీంసేన, మాదప్ప, బస్వరాజ్, మాణిక్, దత్తు, కుషప్ప పాల్గొన్నారు.